# కోవిడ్ - 19 సమయంలో సాధారణ / ఉప ఎన్నికల నిర్వహణకు సంబంధించి విస్తృత మార్గదర్శకాలు

దేశవ్యాప్తంగా కోవిడ్ - 19 మహమ్మారి వ్యాపించినప్పటి నుంచి కేంద్ర హోం మంత్రిత్వశాఖ, ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖలు సమయానుకూలంగా మార్గదర్శకాలను జారీచేస్తూనే ఉన్నాయి. తాజాగా 2020 జూలై 29న జారీ చేసిన సర్క్యులర్‌లో కేంద్ర హోం మంత్రిత్వ శాఖ దేశవ్యాప్తంగా అమలు చేయడానికి వీలుగా సమగ్ర మార్గదర్శకాలు / ఆదేశాలను జారీ చేసింది. అదేవిధంగా కేంద్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కూడా అంటువ్యాధుల నివారణ, పరిసరాల పరిశుభ్రత, అలాగే కోవిడ్-19 నియంత్రణకు సంబంధించి మార్గదర్శకాలను జారీచేసింది.

17 జూలై 2020వ ఎన్నికల కమీషన్ జాతీయ / రాష్ట్ర స్థాయి రాజకీయ పార్టీల నుంచి సలహాలు, అభిప్రాయాలను కోరింది. జూలై, 31 వరకు వాటిని స్వీకరించింది. అయితే వివిధ రాజకీయ పార్టీల అభ్యర్థన మేరకు ఈ గడువును 2020 ఆగష్టు, 11 వరకు పొడిగించింది. ఎన్నికల ప్రచారం, బహిరంగ సభల నిర్వహణ వంటి అంశాలపై వివిధ రాజకీయ పార్టీలు, రాష్ట్రాలు కేంద్ర పాలిత ప్రాంతాల ప్రధాన అధికారుల నుంచి వచ్చిన అభిప్రాయాలను, సలహాలను పరిగణనలోకి తీసుకుంది.

వాటి అన్నింటి ప్రాతిపదికగా విస్తృతస్థాయి మార్గదర్శకాలను రూపొందించింది. ముఖ్యంగా ఎన్నికల నిర్వహణకు సంబంధించి కార్యకలాపాల నేపథ్యంలో వీటిని రూపొందించింది. అలాగే సాధారణ ఎన్నికలు వివిధ రాష్ట్రాలు / కేంద్రపాలిత ప్రాంతాల్లో కోవిడ్-19 సమయంలో జరగబోయే ఎన్నికలపై ప్రధానంగా దృష్టి సారించి వీటిని రూపొందించింది.

<table>
<tr><th>క్రమ సంఖ్య</th><th>అనుసరించవలసిన మార్గదర్శకాలు</th></tr>
<tr><td>1.</td><td>మొత్తం ఎన్నికల ప్రక్రియకు సంబంధించి ప్రతి ఒక్కరూ అనుసరించవలసిన మార్గదర్శకాలు.<br><br>1) ఎన్నికలకు సంబంధించిన కార్యకలాపాల్లో ప్రతి వ్యక్తి ముఖానికి మాస్కు ధరించాలి.<br>2) ఎన్నికల అవసరాల కోసం ఉపయోగించే హాలు / గది / ప్రాంగణాల ప్రవేశం వద్ద<br><br>ఎ) ప్రతి ఒక్కరిని థర్మల్ స్కానింగ్ చేయాలి.<br>బి) శానిటైజర్లు, సబ్బు, నీటిని అందుబాటులో ఉంచాలి.<br><br>3) కోవిడ్ - 19 మార్గదర్శకాలలో పేర్కొన్నట్లుగా సామాజిక దూరాన్ని పాటించాలి. ఇందుకు సంబంధించి రాష్ట్రాలు, కేంద్ర హోం మంత్రిత్వ శాఖ ఆదేశాలను అనుసరించాలి.<br><br>4) సాధ్యమైనంత వరకు సామాజిక దూరం నిబంధనలను అనుసరించడానికి వీలుగా పెద్ద హాళ్లను గుర్తించి వాటిని ఉపయోగించాలి.<br><br>5) కోవిడ్-19 మార్గదర్శకాలను అనుసరిస్తూ పోలింగ్ సిబ్బంది, భద్రతా సిబ్బందిని తరలించడానికి వీలుగా సరైన సంఖ్యలో వాహనాలను సమకూర్చుకోవాలి.</td></tr>
</table>

| క్రమ సంఖ్య | అనుసరించవలసిన మార్గదర్శకాలు |
|---|---|
| 2. | నోడల్ ఆరోగ్య అధికారి<br>కోవిడ్-19కు సంబంధించి ఏర్పాట్లను పర్యవేక్షించేందుకు వీలుగా రాష్ట్ర / జిల్లా / అసెంబ్లీ నియోజక వర్గాల కోసం నోడల్ ఆరోగ్య అధికారిని నియమించాలి. అలాగే మొత్తం ఎన్నికల ప్రక్రియలో అనుసరించాల్సిన నివారక చర్యలను పర్యవేక్షించాలి. |
| 3. | ఈ వి ఎంలు /వివిప్యాట్లు<br>1) ఈ వి ఎంలు / వివిప్యాట్లు లకు సంబంధించి మొదటి / రెండో ఎంపిక ప్రక్రియను పెద్ద హాళ్లలో నిర్వహించాలి.<br>2) ఎన్నికల ప్రక్రియ సమయంలో సరిపడిన పరిమాణంలో శానిటైజర్లను అందుబాటులో ఉంచాలి.<br>3) ఈ వి ఎంలు / వివిప్యాట్ లను నిర్వహించే అధికారులకు చేతి తొడుగులు (గ్లవ్స్) అందుబాటులో ఉంచాలి. |
| 4. | శిక్షణ, సామర్థ్య నిర్మాణం<br>1) సాధ్యమైనంత వరకు ఎన్నికల అధికారుల శిక్షణను వికేంద్రీకరణ రీతిలో పెద్ద హాళ్లలో నిర్వహించాలి.<br>2) ఆన్‌లైన్ తరహాలో ఎన్నికల అధికారుల శిక్షణను నిర్వహించుకోవచ్చు.<br>3) ప్రతి ఒక్క ఎన్నికల అధికారి అవసరానుగుణంగా వినియోగించేందుకు వీలుగా అన్ని పిపిటిలు, శిక్షణ సామగ్రి సంబంధిత పత్రాలు, అంశాలవారీగా వీడియో క్లిప్పులు, స్వయం-మదింపునకు అవసరమైన ప్రశ్నా పత్రాలను యాప్‌లు / పోర్టళ్లలో అప్‌లోడ్ చేయాలి.<br>4) నిర్వహణ సిబ్బందికి కోవిడ్ లక్షణాలు కనిపించిన పక్షంలో వారికి బదులుగా వేరొకరిని వినియోగించేందుకు తగిన సంఖ్యలో పోలింగ్ / కౌంటింగ్ / ఎన్నికల సిబ్బందిని జిల్లా ఎన్నికల అధికారి (డి ఇ ఓ), రిటర్నింగ్ అధికారులు (ఆర్ ఓలు) రిజర్వ్‌లో ఉంచుకోవాలి. |
| 5. | నామినేషన్ ప్రక్రియ<br>**I.** ఆన్‌వైన్ విధానంలో వీలు కల్పించడానికి దిగువ పేర్కొన్న అదనపు ఐచ్ఛికాలను పొందుపరచడమయింది.<br>1) నామినేషన్ పత్రాలు సిఇఓ / డిఇఓ వెబ్‌సైట్లలో ఆన్‌లైన్లలో అందుబాటులో ఉంటాయి. పోటీ చేసే అభ్యర్థులు ఆన్‌లైన్‌లోనే ఆ దరఖాస్తును పూర్తి చేసి ప్రింట్ తీసుకోవచ్చు. దానిని ఫారం-1 (ఎన్నికల నిర్వహణకు నిబంధనలు 1961కి సంబంధించిన రూల్-3 ప్రకారం) లో నిర్దిష్టపరిచినట్లుగా రిటర్నింగ్ అధికారి సమక్షంలో సమర్పించాలి. |

| | |
|---|---|
| | 2) సి ఇ ఓ / డి ఇ ఓ వెబ్‌సైట్లలో ఆన్‌లైన్లలో అఫిడవిట్ భర్తీ చేయవచ్చు. దానిని ప్రింట్ కూడా తీసుకోవచ్చు. నోటరీ తర్వాత ఆ దరఖాస్తును నామినేషన్ ఫారంతో రిటర్నింగ్ అధికారికి అందజేయవచ్చు.<br>3) అభ్యర్థులు డిపాజిట్ మొత్తాన్ని సంబంధిత ప్లాట్‌ఫారంలోఆన్‌లైన్‌లో డిపాజిట్ చేయవచ్చు. అలాగే ట్రెజరీలో కూడా ఈ నగదు మొత్తాన్ని డిపాజిట్ చేసేందుకు అవకాశం ఉంటుంది.<br>4) ఆన్‌లైన్‌లో నామినేషన్ పత్రాలు దాఖలు చేయడానికి అభ్యర్థి అతడు / ఆమె ఎలెక్టర్ సర్టిఫికెట్ పొందే ఐచ్ఛికం కలిగివుంటారు.<br>**II.** ఇంకా, ఎన్నికల కమీషన్ ఆదేశాలు<br>1) నామినేషన్ పత్రాలు దాఖలు చేయడానికి అభ్యర్థితో వచ్చే వ్యక్తుల సంఖ్యను రెండుకు కుదించారు. (రిటర్నింగ్ అధికారుల హ్యాండ్ బుక్ 2019లోని 5.8.1 పేరాకు బదులుగా దాని స్థానంలో)<br>2) నామినేషన్ పత్రాల దాఖలుకు అభ్యర్థి వినియోగించే వాహనాల సంఖ్యను రెండుకు కుదించారు. (రిటర్నింగ్ అధికారుల హ్యాండ్ బుక్ 2019లోని 5.8.1 పేరాకు బదులుగా దాని స్థానంలో)<br>3) నామినేషన్ పత్రాల దాఖలు, పరిశీలన, ఎన్నికల గుర్తుల కేటాయింపు వంటి ప్రక్రియలను సామాజిక దూర నిబంధనలు పాటిస్తూ నిర్వహించేందుకు వీలుగా రిటర్నింగ్ అధికారి ఛాంబర్ విశాలంగా ఉండాలి.<br>4) నామినేషన్ దాఖలు చేసే అభ్యర్థుల సంఖ్యను దృష్టిలో పెట్టుకొని రిటర్నింగ్ అధికారి సమయాన్ని కేటాయించాలి.<br>5) అభ్యర్థులు కూర్చునేందుకు వీలుగా వారికి విశాలమైన ప్రాంతాన్ని ఏర్పాటు చేయాలి.<br>6) ప్రజా ప్రాతినిథ్య చట్టం 1951 నిబంధనల ప్రకారం నామినేషన్ల దాఖలు, అఫిడవిట్ల సమర్పణ వంటి చర్యలను చేపట్టాల్సి ఉంటుంది. |
| 6. | ఎన్నికల సామగ్రి<br>భద్రత, పారిశుద్ధ్యం, సామాజిక దూర నిబంధనలను అనుసరిస్తూ ఎన్నికల సామగ్రి కిట్లను విశాలమైన, సరిపడ పెద్ద గదులలో రూపొందించాలి. |
| 7. | ఎన్నికల సామగ్రి సేకరణ, పంపిణీ<br>1) ఎన్నికల సామగ్రి సేకరణ, పంపిణీకి సంబంధించి పెద్ద హాళ్లను, విశాలమైన ప్రదేశాలను గుర్తించాలి.<br>2) సాధ్యమైనంత మేరకు ఈ ప్రక్రియను వికేంద్రీకరణ రీతిలో నిర్వహించాలి.<br>3) పంపిణీ ఎన్నికల సామగ్రి సేకరణకు సంబంధించి పోలింగ్ బృందాలకు ముందుగానే విడివిడిగా సమయాన్ని కేటాయించాలి. |
| 8. | సిబ్బందికి సమయం మూడవ కేటాయింపు<br>బట్వాడా కేంద్రాల వద్ద పెద్ద సంఖ్యలో పోలింగ్ సిబ్బంది చేరకుండా నిరోధించేందుకు వీరికి సమయం మూడవ కేటాయింపు 24 గంటల నుంచి 72 గంటలకు పెంచారు.<br>(2008 సెప్టెంబరు 19న జారీ చేసిన 464/ఐ ఎన్ ఎస్ టి/2008 / ఈ పి ఎస్ ప్రకారం) |

| | |
|---|---|
| 9. | పోలింగ్ స్టేషన్లలో ఓటర్ల సంఖ్య<br><br>పోలింగ్ స్టేషన్లలో 1500 మంది ఓటర్లకు బదులుగా గరిష్టంగా 1000 మంది ఓటర్లు ఉండాలి. (ఎన్నికల కమీషన్ సూచనలు నెం.23/ఎస్ ఇ సి / 2020-ఇ ఆర్ ఎస్ తేదీ 23 జూలై, 2020. |
| 10. | పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాట్లు<br><br>ప్రతి పోలింగ్ స్టేషన్‌లోనూ చేయాల్సిన కనీస ఏర్పాట్లకు సంబంధించి ఎన్నికల కమీషన్ వివరణాత్మక సూచనలు జారీ చేసింది. ప్రస్తుతం కోవిడ్-19 మహమ్మారి కారణంగా ఈ క్రింది అదనపు సౌకర్యాలు/చర్యలను చేపట్టాలి.<br><br>1. పోలింగ్ కేంద్రాన్ని పోలింగ్‌కు ఒకరోజు ముందుగానే నిర్బంధంగా శానిటైజ్ చేయాలి.<br>2. ప్రతి పోలింగ్ కేంద్రం ప్రవేశ ద్వారం వద్ద థర్మల్ స్కానర్ ఏర్పాటు చేయాలి.<br>3. పోలింగ్ కేంద్ర ప్రవేశ ప్రాంతం / పోలింగ్ కేంద్రం వద్ద ఓటర్లను పోలింగ్ సిబ్బంది లేదా పారా మెడికల్ సిబ్బంది లేదా ఆశా వర్కర్లు థర్మల్ పరీక్ష జరపాలి.<br>4. ఏ ఓటర్లుకైనా శారీరక ఉష్ణోగ్రత మొదటి రీడింగులో ఎంఓహెచ్ఎఫ్‌డబ్ల్యు నిర్ధారించిన సాధారణ స్థాయి కంటే ఎక్కవ ఉంటే, రెండవసారి కూడా ఉష్ణోగ్రత పరీక్షించాలి. అయినా అలాగే ఉంటే సదరు ఓటరుకు పోలింగ్ చివరి గంటలో ఓటు వేయడానికి వీలుగా టోకెన్ / సర్టిఫికెట్ ఇవ్వాలి. పోలింగ్ చివరి గంటలో ఇలాంటి ఓటర్లకు కోవిడ్-19 నిరోధక నిబంధనల ప్రకారం ఓటు వేసే సౌకర్యం కల్పించడం జరుగుతుంది.<br>5. ఓటర్లు ఎక్కువసేపు క్యూలో నిలబడకుండా వచ్చిన వారికి వచ్చినట్లుగా టోకెన్లు జారీ చేసే హెల్ప్ డెస్క్ ఏర్పాటు.<br>6. క్యూలో సామాజిక దూరాన్ని పాటించే విధంగా మార్కర్లు.<br>7. అందుబాటులో ఉన్న స్థలాన్ని బట్టి ఓటర్ల మధ్య నిర్దేశిక సామాజిక దూరం ఉండే విధంగా రెండు గజాల (ఆరు అడుగుల) దూరం ఉండేలా సర్కిళ్ల ఏర్పాటు. ఇందులో 15 నుంచి 20 మంది వరకూ ఉండేలా ఏర్పాటు. పురుషులు, మహిళలు, దివ్యాంగులు / వయో వృద్ధుల కోసం మూడు క్యూలు ఏర్పాటు చేయాలి.<br>8. సామాజిక దూరం నిబంధనను ఖచ్చితంగా అమలు చేసేందుకు బూత్ స్థాయి అధికారులు (బిఎల్ఓ), స్వచ్ఛంధ కార్యకర్తల సేవలను వినియోగించుకోవాలి.<br>9. భద్రతాపరంగా ఎలాంటి ఆందోళనకు ఆస్కారం లేకుండా పోలింగ్ ప్రాంగణాలలో మహిళలు, పురుషులకు విడివిడిగా కుర్చీలతో ఉండే స్థలం ఏర్పాటు చేయాలి.<br>10. సాధ్యమైన ప్రతి చోట్ల పోలింగ్ స్టేషన్లలో బుత్ యాప్‌లను వినియోగించాలి.<br>11. ప్రతి పోలింగ్ స్టేషన్ ప్రవేశ / నిష్క్రమణ పాయింట్ల వద్ద సబ్బు, నీటిని అందుబాటులో ఉంచాలి.<br>12. ప్రతి పోలింగ్ స్టేషన్ ప్రవేశ / నిష్క్రమణ పాయింట్ల వద్ద శానిటైడర్లను అందుబాటులో ఉంచాలి.<br>13. తమతో మాస్కులు తెచ్చుకోని ఓటర్ల కోసం మాస్కులు అందుబాటులో ఉంచుకోవాలి.<br>14. అన్ని ప్రధాన ప్రాంతాలలోను కోవిడ్-19 అవగాహన పోస్టర్లను ఏర్పాటుచేయాలి. |

| క్రమ సంఖ్య | అనుసరించవలసిన మార్గదర్శకాలు |
|---|---|
| | 15. సామాజిక దూర నిబంధనల ప్రకారం పోలింగ్ కేంద్రాలలో పోలింగ్ సిబ్బంది, పోలింగ్ ఏజెంట్ల కోసం కూర్చునే ఏర్పాట్లు చేయాలి.<br>16. పోలింగ్ ఏజెంట్ లేదా కౌంటింగ్ ఏజెంట్‌కు నిర్ణీత స్థాయి కంటే ఎక్కువ శారీరక ఉష్ణోగ్రత ఉంటే వారికి బదులుగా రిలీవర్లను ప్రిసైడింగ్ అధికారి అనుమతించాలి. ఈ మేరకు రికార్డును నమోదు చేయాలి.<br>17. అధికారులు తమను గుర్తించడానికి వీలుగా అవసరమైనప్పుడు ఓటర్లు తాము ధరించిన మాస్కును కిందకు దించాలి.<br>18. ఎట్టి పరిస్థితుల్లోనూ ఓ పోలింగ్ అధికారి వద్ద ఒకరికి మించి ఏ ఓటరూ ఉండకూడదు. సామాజిక దూర నిబంధనకు ఇది అవసరం.<br>19. ఓటర్లు రిజిస్టర్లలో సంతకం చేయడానికి, ఓటు వేసేందుకు ఈ వి ఎం మీట నొక్కడానికి ఓటర్లకు చేతి తొడుగులు ఇవ్వాలి.<br>20. ఓటర్లకు స్పష్టమైన సంకేతాలు ఇస్తూ పోలింగ్ బూత్‌లలో శానిటైజర్లను అందుబాటులో ఉంచాలి.<br>21. క్వారంటైన్‌లో ఉన్న కోవిడ్ వ్యాధిగ్రస్థ ఓటర్లకు తమ తమ పోలింగ్ కేంద్రాల్లోల చివరి గంటలో ఓటు వేసేందుకు అనుమతించాలి. ఆరోగ్య అధికారుల పర్యవేక్షణలో కోవిడ్ నిబంధనలను ఖచ్చితంగా పాటిస్తూ వీరికి ఓటు వేసే వీలు కల్పించాలి. ఈ ప్రక్రియను సెక్టార్ మెజిస్ట్రేట్లు సమన్వయపరచాలి.<br>22. కంటైన్మెంట్ జోనుగా ప్రకటించిన ప్రాంతంలో ఉండే ఓటర్ల కోసం విడిగా మార్గదర్శకాలను జారీ చేయాలి. |
| 11. | పోలింగ్ అధికారుల కిట్<br><br>పోలింగ్ అధికారి అలాగే భద్రతా సిబ్బందికి నిర్ణీత పరికరాలతో (పి పి ఇలు అవసరం ఉన్నచోట) ఈ క్రింది వాటిని కూడా సమకూర్చాలి.<br>1. మాస్కు<br>2. శానిటైజర్<br>3. ఫేస్‌షీల్డ్<br>4. గ్లవ్స్ (చేతి తొడుగులు) |
| 12. | పోస్టల్ బ్యాలెట్<br><br>1) ఈ క్రింది కేటగిరీల ఓటర్లకు కూడా పోస్టల్ బ్యాలట్ అవకాశం కల్పించబడినది.<br>ఎ. దివ్యాంగులుగా గుర్తించబడిన ఓటర్లు<br>బి. 80 సంవత్సరాలు పైబడిన ఓటర్లు<br>సి. అధికారికంగా గుర్తించిన అత్యవసర సర్వీసుల రంగంలో ఉన్న సిబ్బందిని<br>డి. కోవిడ్-19 వ్యాధి సోకిన/అనుమానిత మరియు క్వారంటైన్ (ఇంటిలో / సంస్థలో) ఉన్న ఓటర్లు.<br>2. ఈ కేటగిరీల వ్యక్తుల కోసం విడిగా మార్గదర్శకాలను జారీ చేయడమవుతుంది. |

| క్రమ సంఖ్య | అనుసరించవలసిన మార్గదర్శకాలు |
| --- | --- |
| 13. | రాజకీయ పార్టీలు / పోటీలో ఉన్న అభ్యర్థుల ప్రచారం<br><br>1. ఇంటింటి ప్రచారం - ఇంటింటి ప్రచారంలో కోవిడ్ నిబంధనలను అనుసరించి ఐదుగురిని మాత్రమే (అభ్యర్థులు సహా) అనుమతిస్తారు. ఇందులో భద్రతా సిబ్బందికి మినహాయింపు ఉంటుంది.<br>2. రోడ్ షోలు - ఇప్పటివరకు ఉన్న పది వాహనాలకు బదులుగా ప్రతి ఐదు వాహనాలకు కాన్వాయ్‌ని ఆపాలి. (భద్రతా వాహనాలు మినహా) రెండు బృందాల కాన్వాయ్ వాహనాల మధ్య విరామం పది మీటర్లు కాకుండా అరగంట సమయం ఉండాలి. (రిటర్నింగ్ అధికారుల హ్యాండ్ బుక్ 2019లోని 5.8.1 పేరాలకు బదులుగా)<br>3. ఎన్నికల సభలు - కోవిడ్-19 మార్గదర్శకాలను అనుసరించి ఎన్నికల సభలు, ర్యాలీలు నిర్వహించాల్సి ఉంటుంది. ఇందు నిమిత్తం జిల్లా ఎన్నికల అధికారి ఈ దిగువ పేర్కొన్న చర్యలు తీసుకోవాలి.<br>ఎ) ముందుగానే జిల్లా ఎన్నికల అధికారి సంబంధిత మైదానాన్ని బహిరంగ సభ కోసం గుర్తించాలి. ప్రాంగణానికి ప్రవేశ, నిష్క్రమణ పాయింట్లను స్పష్టంగా నిర్దేశించాలి.<br>బి) ఇలా గుర్తించిన అన్ని మైదానాల్లో సదరు ఎన్నికల అధికారి సామాజిక దూరం నిబంధనలను అనుసరించి ముందుగానే మార్కింగ్ చేయాలి.<br>సి) జిల్లాలోని ప్రతి ఒక్కరు కోవిడ్-19 సంబంధిత మార్గదర్శకాలను పాటించేలా జిల్లా నోడల్ అధికారి చర్యలు తీసుకోవాలి.<br>డి) బహిరంగ సభలకు సంబంధించి రాష్ట్ర విపత్తుల నిర్వహణకు అధికారులు నిర్దేశించిన సంఖ్యకు మించని రీతిలో ప్రజలను అనుమతించాలి. ఇందుకు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా పోలీసు సూపరింటెండెంట్ తగిన చర్యలు తీసుకోవాలి.<br>ఇ) ఈ సభల్లో కోవిడ్-19 నిబంధనలు, మార్గదర్శకాలను పర్యవేక్షించేందుకు డిప్యూటీ సెక్టార్ ఆరోగ్య అధికారులను వినియోగించాలి.<br>ఎఫ్) ఎన్నికలకు సంబంధించిన ప్రతి ప్రక్రియలోనూ ఫేస్ మాస్కులు, శానిటైజర్లు, థర్మల్ స్కానింగ్ వినియోగించాలన్న కోవిడ్-19 నిబంధనలను అన్ని రాజకీయ పార్టీలు అభ్యర్థులు పాటించాలి.<br>జి) ఈ నిబంధనలు పాటించకుండా నియమాలను ఉల్లంఘించే వారిపై 2005 నాటి విపత్తు నిర్వహణకు చట్టంలోని 51 నుంచి 60 సెక్షన్ల ప్రకారం చర్యలు తీసుంటారు. అలాగే హోం మంత్రిత్వ శాఖ జారీచేసిన 2020 జూలై, 29వ తేదీగల ఉత్తరువు 40-3/2020-డి ఎం-1 (ఎ) ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుంది.<br>ఈ విషయాన్ని జిల్లా ఎన్నికలల అధికారి అందరి దృష్టికి తీసుకువెళ్ళాలి.<br>4. ఎన్నికల కమీషన్ సూచించినట్లుగా సువిధ యాప్ ఉపయోగించి బహిరంగ స్థలాలను కేటాయించాలి. |

<table>
<tr><th>క్రమ సంఖ్య</th><th>అనుసరించవలసిన మార్గదర్శకాలు</th></tr>
<tr><td>14.</td><td>రాజకీయపార్టీ / పోటీ చేసే అభ్యర్థుల ప్రచారం<br><br>1) పోలింగ్ ముగిసిన తరువాత స్ట్రాంగ్ రూమ్‌ను శానిటైజ్ చేయాలి.<br>2. ప్రతి ఎన్నికల కార్యక్రమానికి ముందు సామాజిక దూరం, ఇతర భద్రతా నిబంధనలు పాటించాలి.</td></tr>
<tr><td>15.</td><td>ఓట్ల లెక్కింపు<br><br>1) ఒక కౌంటింగ్ హాలులో ఏడుకు మించి కౌంటింగ్ టేబుళ్లను అనుమతించరాదు. దీని దృష్ట్యా ఓ నియోజక వర్గ ఓట్ల లెక్కింపు 3-4 హాళ్లలో జరగాలి. ఇందుకోసం అదనంగా సహాయ రిటర్నింగ్ అధికారులను నియమించాలి. (2014 ఏప్రిల్ 30వ తేదీగల)<br>2) కౌంటింగ్ టేబుళ్ల మీద వివి ప్యాట్‌లు, కౌంటింగ్ యూనిట్లు (సి యు) పెట్టే ముందు వాటిని శానిటైజ్ చేయాలి.<br>3) సియు/వివి ప్యాట్‌ల సీళ్లను తెరవడం అలాగే ఫలితాలను ప్రసారం చేయడం / ప్రదర్శించడం వంటి చర్యలను ఒక్కో టేబుల్ వద్ద ఒక్కో అధికారి చేపట్టాలి.<br>4) పెద్ద సంఖ్యలో కౌంటింగ్ ఏజెంట్లు ఒకే చోట చేరకుండా ఉండేందుకు ఫలితాలను పెద్ద స్క్రీన్లపై ప్రదర్శించాలి.<br>5) కౌంటింగ్ కేంద్రాలను ముందుగానూ, కౌంటింగ్ సమయంలోనూ, ఆ తర్వాత కూడా శానిటైజ్ చేయాలి.<br>6) పోస్టల్ బ్యాలెట్ ల లెక్కింపునకు అదనపు సంఖ్యలో ఎఆర్‌ఓలు అవసరమవుతారు. అలా అవసరమయ్యే పక్షంలో పోస్టల్ బ్యాలెట్లను రిటర్నింగ్ అధికారి / సహాయ రిటర్నింగ్ అధికారి పర్యవేక్షణలో వేరే హాలులో చేపట్టాలి.</td></tr>
<tr><td colspan="2">ఎన్నికల సంఘం, వివిధ కేంద్ర మంత్రిత్వ శాఖలు రూపొందించిన మార్గదర్శకాలను అనుసరించి కోవిడ్-19 సంబంధిత సమగ్ర ప్రణాళికను స్థానిక పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర స్థాయిలో రూపొందించాలి. సాధారణ ఎన్నికలకు సంబంధించి సంబంధిత నోడల్ ఆరోగ్య అధికారులు అసెంబ్లీ నియోజకవర్గ, జిల్లా, రాష్ట్ర స్థాయి అధికారులతో సంప్రదించి మూడంచెల ప్రణాళికను రూపొందించాలి. ఉప ఎన్నికలకు సంబంధించి ఈ ప్రణాళికలను జిల్లా / అసెంబ్లీ నియోజక వర్గ స్థాయిలో సంబంధిత నోడల్ ఆరోగ్య అధికారులను సంప్రదించి రూపొందించాలి. ఒకటికి మించిన జిల్లాల్లో ఎన్నికలు నిర్వహించాల్సి వస్తే ఇలాంటి ప్రణాళికలను పార్లమెంటరీ నియోజక వర్గ రిటర్నింగ్ అధికారి డిఇఓలను సంప్రదించి రూపొందించాలి. అవసరమైన ప్రతి చోట ఇలాంటి చర్యలు చేపట్టాలి</td></tr>
</table>

అనుబంధం - ఎ

# కోవిడ్ - 19 సమయంలో సాధారణ / ఉప ఎన్నికల నిర్వహణకు సంబంధించి విస్తృత మార్గదర్శకాలు

దేశవ్యాప్తంగా కోవిడ్ - 19 మహమ్మారి వ్యాపించినప్పటి నుంచి కేంద్ర హోం మంత్రిత్వశాఖ, ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖలు సమయానుకూలంగా మార్గదర్శకాలను జారీచేస్తూనే ఉన్నాయి. తాజాగా 2020 జూలై 29న జారీ చేసిన సర్క్యులర్‌లో కేంద్ర హోం మంత్రిత్వ శాఖ దేశవ్యాప్తంగా అమలు చేయడానికి వీలుగా సమగ్ర మార్గదర్శకాలు / ఆదేశాలను జారీ చేసింది. అదేవిధంగా కేంద్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కూడా అంటువ్యాధుల నివారణ, పరిసరాల పరిశుభ్రత, అలాగే కోవిడ్-19 నియంత్రణకు సంబంధించి మార్గదర్శకాలను జారీచేసింది.

17 జూలై 2020వ ఎన్నికల కమీషన్ జాతీయ / రాష్ట్ర స్థాయి రాజకీయ పార్టీల నుంచి సలహాలు, అభిప్రాయాలను కోరింది. జూలై, 31 వరకు వాటిని స్వీకరించింది. అయితే వివిధ రాజకీయ పార్టీల అభ్యర్థన మేరకు ఈ గడువును 2020 ఆగష్టు, 11 వరకు పొడిగించింది. ఎన్నికల ప్రచారం, బహిరంగ సభల నిర్వహణ వంటి అంశాలపై వివిధ రాజకీయ పార్టీలు, రాష్ట్రాలు కేంద్ర పాలిత ప్రాంతాల ప్రధాన అధికారుల నుంచి వచ్చిన అభిప్రాయాలను, సలహాలను పరిగణనలోకి తీసుకుంది.

వాటి అన్నింటి ప్రాతిపదికగా విస్తృతస్థాయి మార్గదర్శకాలను రూపొందించింది. ముఖ్యంగా ఎన్నికల నిర్వహణకు సంబంధించి కార్యకలాపాల నేపథ్యంలో వీటిని రూపొందించింది. అలాగే సాధారణ ఎన్నికలు వివిధ రాష్ట్రాలు / కేంద్రపాలిత ప్రాంతాల్లో కోవిడ్-19 సమయంలో జరగబోయే ఎన్నికలపై ప్రధానంగా దృష్టి సారించి వీటిని రూపొందించింది.

| క్రమ సంఖ్య | అనుసరించవలసిన మార్గదర్శకాలు |
|---|---|
| 1. | మొత్తం ఎన్నికల ప్రక్రియకు సంబంధించి ప్రతి ఒక్కరూ అనుసరించవలసిన మార్గదర్శకాలు.<br>1) ఎన్నికలకు సంబంధించిన కార్యకలాపాల్లో ప్రతి వ్యక్తి ముఖానికి మాస్కు ధరించాలి.<br>2) ఎన్నికల అవసరాల కోసం ఉపయోగించే హాలు / గది / ప్రాంగణాల ప్రవేశం వద్ద<br>ఎ) ప్రతి ఒక్కరిని థర్మల్ స్కానింగ్ చేయాలి.<br>బి) శానిటైజర్లు, సబ్బు, నీటిని అందుబాటులో ఉంచాలి.<br>3) కోవిడ్ - 19 మార్గదర్శకాలలో పేర్కొన్నట్లుగా సామాజిక దూరాన్ని పాటించాలి. ఇందుకు సంబంధించి రాష్ట్రాలు, కేంద్ర హోం మంత్రిత్వ శాఖ ఆదేశాలను అనుసరించాలి.<br>4) సాధ్యమైనంత వరకు సామాజిక దూరం నిబంధనలను అనుసరించడానికి వీలుగా పెద్ద హాళ్లను గుర్తించి వాటిని ఉపయోగించాలి.<br>5) కోవిడ్-19 మార్గదర్శకాలను అనుసరిస్తూ పోలింగ్ సిబ్బంది, భద్రతా సిబ్బందిని తరలించడానికి వీలుగా సరైన సంఖ్యలో వాహనాలను సమకూర్చుకోవాలి. |

| క్రమ సంఖ్య | అనుసరించవలసిన మార్గదర్శకాలు |
|---|---|
| 2. | నోడల్ ఆరోగ్య అధికారి<br>కోవిడ్-19కు సంబంధించి ఏర్పాట్లను పర్యవేక్షించేందుకు వీలుగా రాష్ట్ర / జిల్లా / అసెంబ్లీ నియోజక వర్గాల కోసం నోడల్ ఆరోగ్య అధికారిని నియమించాలి. అలాగే మొత్తం ఎన్నికల ప్రక్రియలో అనుసరించాల్సిన నివారక చర్యలను పర్యవేక్షించాలి. |
| 3. | ఈ వి ఎంలు /వివిప్యాట్లు<br>1) ఈ వి ఎంలు / వివిప్యాట్లు లకు సంబంధించి మొదటి / రెండో ఎంపిక ప్రక్రియను పెద్ద హాళ్లలో నిర్వహించాలి.<br>2) ఎన్నికల ప్రక్రియ సమయంలో సరిపడిన పరిమాణంలో శానిటైజర్లను అందుబాటులో ఉంచాలి.<br>3) ఈ వి ఎంలు / వివిప్యాట్ లను నిర్వహించే అధికారులకు చేతి తొడుగులు (గ్లవ్స్) అందుబాటులో ఉంచాలి. |
| 4. | శిక్షణ, సామర్థ్య నిర్మాణం<br>1) సాధ్యమైనంత వరకు ఎన్నికల అధికారుల శిక్షణను వికేంద్రీకరణ రీతిలో పెద్ద హాళ్లలో నిర్వహించాలి.<br>2) ఆన్‌లైన్ తరహాలో ఎన్నికల అధికారుల శిక్షణను నిర్వహించుకోవచ్చు.<br>3) ప్రతి ఒక్క ఎన్నికల అధికారి అవసరానుగుణంగా వినియోగించేందుకు వీలుగా అన్ని పిపిటిలు, శిక్షణ సామగ్రి సంబంధిత పత్రాలు, అంశాలవారీగా వీడియో క్లిప్పులు, స్వయం-మదింపునకు అవసరమైన ప్రశ్నా పత్రాలను యాప్‌లు / పోర్టల్లలో అప్‌లోడ్ చేయాలి.<br>4) నిర్వహణ సిబ్బందికి కోవిడ్ లక్షణాలు కనిపించిన పక్షంలో వారికి బదులుగా వేరొకరిని వినియోగించేందుకు తగిన సంఖ్యలో పోలింగ్ / కౌంటింగ్ / ఎన్నికల సిబ్బందిని జిల్లా ఎన్నికల అధికారి (డి ఇ ఓ), రిటర్నింగ్ అధికారులు (ఆర్ ఓలు) రిజర్వ్‌లో ఉంచుకోవాలి. |
| 5. | నామినేషన్ ప్రక్రియ<br>**I.** ఆన్‌వైన్ విధానంలో వీలు కల్పించడానికి దిగువ పేర్కొన్న అదనపు ఐచ్ఛికాలను పొందుపరచడమయింది.<br>1) నామినేషన్ పత్రాలు సిఇఓ / డిఇఓ వెబ్‌సైట్లలో ఆన్‌లైన్లలో అందుబాటులో ఉంటాయి. పోటీ చేసే అభ్యర్థులు ఆన్‌లైన్‌లోనే ఆ దరఖాస్తును పూర్తి చేసి ప్రింట్ తీసుకోవచ్చు. దానిని ఫారం-1 (ఎన్నికల నిర్వహణకు నిబంధనలు 1961కి సంబంధించిన రూల్-3 ప్రకారం) లో నిర్దిష్టపరిచినట్లుగా రిటర్నింగ్ అధికారి సమక్షంలో సమర్పించాలి. |

| | |
|---|---|
| | 2) సి ఇ ఓ / డి ఇ ఓ వెబ్‌సైట్లలో ఆన్‌లైన్లలో అఫిడవిట్ భర్తీ చేయవచ్చు. దానిని ప్రింట్ కూడా తీసుకోవచ్చు. నోటరీ తర్వాత ఆ దరఖాస్తును నామినేషన్ ఫారంతో రిటర్నింగ్ అధికారికి అందజేయవచ్చు.<br>3) అభ్యర్థులు డిపాజిట్ మొత్తాన్ని సంబంధిత ప్లాట్‌ఫారంలో ఆన్‌లైన్‌లో డిపాజిట్ చేయవచ్చు. అలాగే ట్రెజరీలో కూడా ఈ నగదు మొత్తాన్ని డిపాజిట్ చేసేందుకు అవకాశం ఉంటుంది.<br>4) ఆన్‌లైన్‌లో నామినేషన్ పత్రాలు దాఖలు చేయడానికి అభ్యర్థి అతడు / ఆమె ఎలెక్టర్ సర్టిఫికెట్ పొందే ఐచ్ఛికం కలిగివుంటారు.<br>**II.** ఇంకా, ఎన్నికల కమీషన్ ఆదేశాలు<br>1) నామినేషన్ పత్రాలు దాఖలు చేయడానికి అభ్యర్థితో వచ్చే వ్యక్తుల సంఖ్యను రెండుకు కుదించారు. (రిటర్నింగ్ అధికారుల హ్యాండ్ బుక్ 2019లోని 5.8.1 పేరాకు బదులుగా దాని స్థానంలో)<br>2) నామినేషన్ పత్రాల దాఖలుకు అభ్యర్థి వినియోగించే వాహనాల సంఖ్యను రెండుకు కుదించారు. (రిటర్నింగ్ అధికారుల హ్యాండ్ బుక్ 2019లోని 5.8.1 పేరాకు బదులుగా దాని స్థానంలో)<br>3) నామినేషన్ పత్రాల దాఖలు, పరిశీలన, ఎన్నికల గుర్తుల కేటాయింపు వంటి ప్రక్రియలను సామాజిక దూర నిబంధనలు పాటిస్తూ నిర్వహించేందుకు వీలుగా రిటర్నింగ్ అధికారి ఛాంబర్ విశాలంగా ఉండాలి.<br>4) నామినేషన్ దాఖలు చేసే అభ్యర్థుల సంఖ్యను దృష్టిలో పెట్టుకొని రిటర్నింగ్ అధికారి సమయాన్ని కేటాయించాలి.<br>5) అభ్యర్థులు కూర్చునేందుకు వీలుగా వారికి విశాలమైన ప్రాంతాన్ని ఏర్పాటు చేయాలి.<br>6) ప్రజా ప్రాతినిథ్య చట్టం 1951 నిబంధనల ప్రకారం నామినేషన్ల దాఖలు, అఫిడవిట్ల సమర్పణ వంటి చర్యలను చేపట్టాల్సి ఉంటుంది. |

# <u>భారతీయ ఎన్నికల సంఘం</u>

<u>అశోక రోడ్డు, నిర్వచన్ సదన్, కొత్తఢిల్లీ-110001.</u>

<u>నెం. ఇసిఐ/పిఎన్/50/2020</u> <u>తేదీ</u> **:** <u>21 - 08-2020</u>

## <u>పత్రికా ప్రకటన</u>

భారత ఎన్నికల సంఘం కోవిడ్-19 సమయంలో సాధారణ / ఉప ఎన్నికల నిర్వహణ నిమిత్తం విస్తృత మార్గదర్శకాలను ఆమోదించింది. ఇవి హెచ్‌టిటిపిఎస్://ఇసిఐ.జిఓవి.ఐఎన్/ఫైల్స్/ఫైల్/12167-గైడ్‌లైన్స్-ఫర్-కండక్ట్-ఆఫ్-జనరల్-ఎలక్షన్‌బై-ఎలక్షన్-డ్యూరింగ్-కోవిడ్-19. (**https://eci.gov.in/files/file/12167-guildelines-for-conduct-of-general-electionbye-election-during-covid-19/.**

భారతదేశంలో కోవిడ్-19 కనిపించిన తరువాత అంతరంగిక వ్యవహారాల మంత్రిత్వ శాఖ (ఎంహెచ్ఎ), ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ (ఎంహెచ్ఎఫ్‌డబ్ల్యు)లు ఎప్పటికప్పుడు మార్గదర్శకాలను జారీ చేస్తున్నాయి. 2020 జూలై, 29వ తేదీగల వాటి తాజా సర్క్యులర్‌లో దేశవ్యాప్తంగా పాటించవలసిన సమగ్ర మార్గదర్శకాలను ఎంహెచ్ఎ జారీ చేసింది. అదేవిధంగా కోవిడ్-19 నివారణ నిమిత్తం డిస్ ఇన్‌ఫెక్షన్, శానిటైజేషన్, నివారణపై ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ ఒక ఎస్ఓపి కూడా జారీ చేసింది.

గతంలో, 2020 జూలై, 31వ తేదీవరకు జాతీయ/రాష్ట్ర రాజకీయ పార్టీల అభిప్రాయాలను / సూచనలను కోరింది. రాజకీయ పార్టీల వినతి మేరకు ఈ కాలపరిమితిని 2020 ఆగష్టు, 11 వరకు పొడిగించింది. ఎన్నికల ప్రచారం, బహిరంగ సమావేశాలపై వివిధ రాజకీయ పార్టీలు మరియు రాష్ట్ర/యుటిల ముఖ్య ఎన్నికల అధికారాల నుండి అందిన అభిప్రాయాలు / సూచనలను కమీషన్ పరిశీలించింది.

మార్గదర్శకాల విశిష్ట లక్షణాలు క్రింది విధంగా ఉన్నాయి.

నామినేషన్ సమయంలో అభ్యర్థితో పాటు ఉండే వ్యక్తుల సంఖ్య, వాహనాల సంఖ్యకు సంబంధించిన ప్రమాణాలను కమీషన్ సవరించింది. నామినేషన్ ఫారాన్ని, అఫిడవిట్‌ను ఆన్‌లైన్‌లో నింపడం, ప్రింట్ తీసుకున్న తరువాత దానిని సంబంధిత ఆర్ఓ సమక్షంలో సమర్పించడానికి ఐచ్ఛికాన్ని కల్పించడమయింది. మొట్టమొదటిసారి ఎన్నికలలో పోటీ చేయడానికి, ఆన్‌లైన్ ద్వారా సెక్యూరిటీ మొత్తాన్ని చెల్లింపుకు ఐచ్ఛికాన్ని ఇవ్వడమైంది. అమలులో వున్న కంటైన్‌మెంట్ మార్గదర్శకాలను దృష్టిలో

ఉంచుకుని, ఇంటి ఇంటి ప్రచారం నిమిత్తం అభ్యర్థితో పాటు వ్యక్తుల సంఖ్యను ఐదుకు పరిమితం చేయడమయింది. ఎంహెచ్ఎ/రాష్ట్రం జారీ చేసిన కంటైన్మెంట్ సూచనలకు లోబడి తగిన సూచనలతో బహిరంగ సమావేశాలు, రోడ్ షోలకు అనుమతించవచ్చు.

సామాజిక దూరం పాటిస్తూ ఎన్నికల ప్రక్రియ నిర్వహణలో ఫేస్మాస్క్‌లు, శానిటైజర్, థర్మల్ స్కానర్లు, గ్లోవ్స్, ఫేస్ షీల్డ్, పిపిఇ కిట్లను వినియోగించాలి. ఓటర్ల రిజిస్టర్‌లో సంతకం చేయడానికి, ఓటింగ్ నిమిత్తం ఇవిఎం బటన్ నొక్కడానికి ఓటర్లందరికీ చేతి తొడుగులను సమకూర్చాలి.

ఈ మార్గదర్శకాలను, స్థానిక పరిస్థితులను పరిగణనలోకి తీసుకుంటూ ఏర్పాట్లు, నివారక చర్యలకు సంబంధించి రాష్ట్ర / జిల్లా & ఎసి సమగ్ర ఎన్నికల ప్రణాళికలను సంబంధిత రాష్ట్రాలు / యుటిల ముఖ్య ఎన్నికల అధికారులు చేయాలి.

(పవన్ దివాన్)
అండర్ సెక్రటరీ